
# దేశంలో సుస్థిర, లాభదాయకమైన వ్యవసాయం జరగాలి

## డాక్టర్ మండవ ప్రభాకర్రావు



సుస్థిర వ్యవసాయంపై జాతీయ సదస్సు ను ప్రారంభిస్తున్న నూజివీడు సీడ్స్ ఎండి డాక్టర్ మండవ ప్రభాకర్ రావు

బుద్వేల్, నవంబరు12(ప్రభాత ఉదయం): వ్యవసాయ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ప్రజలకు ఉన్న అవసరాలకు తగ్గట్లు స్టార్టప్ ల పై దృష్టిపెట్టి అధిక లాభాలను పొందుకోవచ్చని నూజీవీడు సీడ్స్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ ఎం.ప్రభాకర్రావు అన్నారు. భారత దేశంలో సుస్థిర వ్యవసాయం- స్టార్టప్లను నియమించడం అనే అంశంపై మంగళవారం రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్(నార్మ్) లో జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో 200ల స్టార్టప్లు, ఫార్మర్స్ ప్రొడ్యుసర్స్ ఆర్గనైజేషన్స్, రైతులు, వ్యవసాయ నిపుణ లు, ప్రభుత్వ అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎం.ప్రభాకర్రావు మాట్లాడుతూ, స్టార్టప్లకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. స్టార్టప్ల ఏర్పాటు చేసే విషయంలో విద్యావంతుడైన రైతులతో పాటు సామాన్య రైతులకు కూడా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. నూతన రకాలైన అధిక ఉత్పత్తులను ఇచ్చే విత్తనాలను అభివృద్ధి చేయడం పై కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. రైతులు పండించిన పంటలను ఎగుమతి చేయడానికి కావాల్సిన మార్గాలపై దృష్టి సారించాలన్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తులను నిల్వ ఉంచడానికి కోల్డ్ స్టోరేజీలు అవసరం అన్నారు. మిల్లెట్ల వినియోగాన్ని ప్రోత్సహించే స్టార్టప్లు రావాలన్నారు. వాతాశరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతాంగం నష్టపోకుండ వంటలను పండించే పరిజ్ఞానాన్ని తీసుకురావాలన్నారు. వ్యవసాయ పంటలలో సంబవించే నష్టాలను అరికట్టడానికి పరిశోధనలు జరుగాలన్నారు. వ్యవసాయ రంగంలో కీలకం విత్తనం అని, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. ఉద్యానవన విత్తన కేంద్రాలను ప్రోత్సహించాలన్నారు. వినియోగదారుల అవసరాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా స్టార్టర్లు రూపొందించాలన్నారు. అందుకోసం కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఆహార భద్రత, సుస్థిరత ను తీసుకు రావడానికి నూతన ఆవిష్కరణలను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను ప్రోత్సాహించాలన్నారు. దిగుబడులను పెంచే విదంగా చూడాలన్నారు. వ్యవసాయాన్ని వ్యాపారంగా మలవడానికి ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు చేయాలన్నారు. అందుకోసం ప్రాసెసిం గ్ విధానాలపై దృష్టి నిలపాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సెంథిల్ వినాయగం, డాక్టర్ ఎన్ విజయ్ అవినాశలింగంతో పాటు వివిధ యూనివర్శిటీల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొద్దు ధర్మపురి ముదిరాజ్

# నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మొద్దు ధర్మపురి ముదిరాజ్

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొద్దు ధర్మపురి ముదిరాజ్

రాజేంద్రనగర్, నవంబర్ 12(ప్రభాత ఉదయం) నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మొద్దు ధర్మపురి ముదిరాజ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ధర్మపురి ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి మల్లేష్ ముదిరాజ్, కుమ్మరి చంద్రశేఖర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, మొద్దు సాయిరాం ముదిరాజ్, మొద్దు రాకేష్ ముదిరాజ్, మాచర్ల కిషోర్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/శంషాబాద్/బండ్లగూడ, నవంబర్ 12(ప్రభాత ఉదయం) శివరాం పల్లి లోని ప్రావిడెంట్ అపార్ట్మెంట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చిట్టకొమ్మలను తొలగించడానికి సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ తెలిపారు. ఆదర్శనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆదర్శనగర్, మంజుభార్, ఆరంగర్ పిస్తా హౌస్, కింగ్స్ సరే న్య, లక్ష్మి నారాయణ విల్లాస్, మెట్రో కన్వెన్షన్, డ్రీమ్ వ్యాలీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు డ్రీమ్ వ్యాలీ, నైజర్ ఫంక్షన్ హాల్, ఆరంగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**రాజేంద్రనగర్ లో...**

ఉప్పరపల్లి ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నాయుడు కాలనీ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం వివిధ మరమ్మత్రా నిమిత్తం బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కిస్మత్పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివస్థాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తి, శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్, ఓ ఎన్ ఎక్స్ విల్లా స్, గృహస్పితి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాలు, స్నేహిత హిల్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బండ్లగూడ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన మైసమ్మ ప్రధాన రహదారి, కాళికానగర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1 నుండి 5 వరకు, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రి నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, షిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ హాల్, భారతీ నగర్ ప్రాంతాలలో సరఫరా లో అంతరాయం ఉంటుందని కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లెష్ రాజ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**హిమాయత్ సాగర్ సెక్షన్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన నర్సిరెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్, భాగ్యనగర్ కాలనీ, రాజా నగర్, కేకే -3, రాధా నగర్ ఫేస్-1, హీరా కాలనీ, ఇంద్రా రెడ్డి కాలనీ ప్రాంతాలలో బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, కేకే నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బాలాజీ నగర్ కేకే వన్ కేకే టు, ఫీల్ గుడ్ స్ హెూమ్స్, శ్రీనివాస కాలనీ కేకే ఫోర్, తిరుమల హిల్స్ గుట్ట, గంధం కూడా విలేజ్, విఘ్నేశ్వరాయ కాలనీ, చంద్రయ్య కాలనీ కిష్టారెడ్డి స్కూల్, డిస్కవరీ స్కూల్, గంధం గూడ గృహాలు వివిధ మరమ్మత్రా నిమిత్తం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

**షాపూర్ సెక్షన్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం సబ్ స్టేషన్ లో వివిధ మరమ్మత్రా నిమిత్తం శంకరాపురం చర్లగూడ దండుపల్లి సుభాసన గ్రీన్ దొడ్డుపల్లి ఇందిరమ్మ కాలనీ భగీరథ కాలనీ ఓంకార్ కనకు ఫ్యాక్టరీ ఐఎంటి కాలేజ్ షాపూర్ తాండ మదనపల్లి కొత్త తండా విలేజ్ ప్రాంతాలలో వివిధ మరమత్రా నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.



సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకుంటున్న వేముల రామకృష్ణ కుటుంబ సభ్యులు

# సమగ్ర కుటుంబ సర్వే కోసం రెండు రోజుల సెలవు ప్రకటించాలి

### బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

బుద్వేల్, నవంబరు12(ప్రభాత ఉదయం) : సమగ్ర కుల గణన సర్వేలో ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం రెండు రోజుల సెలవు దినాలను ప్రకటించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ లోని తమ నివాసానికి మంగళవారం వచ్చిన ఎన్యుమరేటర్ల కు వేముల రామక్రిష్ణ కుటుంబ సభ్యుల వివరాలను తెలియ జేశారు. అనంతరం ఆయన ఎన్యుమరేటర్లతో కలసి కొన్ని ఇళ్లకు వెళ్లగా ఒక ఇంటికి తాళం ఉందని, మరో ఇంటి వారు ఉద్యోగానికి వెళ్లారని గుర్తు చేశారు. కొందరు ఇది సాదారణ సర్వే అని వివరాలు వెల్లడించడానికి ఇష్టపడటం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే, కులగణన సర్వే విషయంపై ప్రజలకు పూర్తి స్థాయి లో అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండ రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించి ప్రతి ఒక్కరి వివరాలను సేకరించాలన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలు ప్రతి రోజు పనులకు వెళతారని గుర్తు చేశారు. సెలవు దొరికే ఒక్క ఆదివారం నాడు నిత్యావసర వస్తువులను కొనుగోలు చేయడానికి, తమ వారిని గ్రామాలకు వెళ్లి కలవడానికి చేస్తుంటారన్నారు . అందుకే ప్రభుత్వం ఆలోచించి రెండు రోజులు సెలవు ఇచ్చి పకడ్బందింగా సమగ్ర కుటుంబ సర్వే ను నిర్వహించాలని వేముల రామకృష్ణ కోరారు.

# అనుమానస్పద స్థితిలో నవ వధువు ఆత్మహత్య



సిద్దేశ్వరీ

బుద్వేల్, నవంబరు12(ప్రభాత ఉదయం): అనుమానస్పద స్థితిలో పెళ్లైన ఏడు నెలలకే ఓ నవ వధువు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి గ్రిల్‌కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంబాగ్ లో మంగళవారం సాయం త్రం జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... కామారెడ్డి మద్నూర్ కు చెందిన సిద్ధేశ్వరీ(20)తో ఆదే ప్రాంతానికి చెంది ప్రస్తుతం రాంబాగ్ లో స్థిరపడిన ప్రవీణ్ కు ఏడు నెలల క్రితం ఏప్రిల్ నెలలో వివాహం జరిగింది. రాంబాగ్ లో భర్త ప్రవీణ్ తో పాటు అత్త, మామ, మరిదిలతో కలసి సిద్దేశ్వరీ ఉంటుంది. అత్త, మామలు స్వగామానికి వెళ్లగా, మంగళవారం ఉదయం భర్త, మరిదిలు పనికి వెళ్లారు. సాయంత్రం 4.15 నిమిషాలకు సిద్దేశ్వరీ భర్తతో ఫోన్లో మాట్లాడింది. ఆ తర్వాత భర్త ఫోన్ చేసినా తీయలేదు. ఇంతలో ఊరికి వెళ్లిన మామ శివరాజ్ విశ్వనాదప్ప తిరిగి ఇంటికి వచ్చి తలుపులు తట్టినా సిద్ధేశ్వరీ తలుపు తీయలేదు. ఎంత పిలిచినా సిద్ధేశ్వరీ తలుపులు తీయకపోవడం. ఆ శబ్దం విని ఇంటి యజమాని క్రిందకు వచ్చి చూడగా సిద్ధేశ్వరీ ఇంటి పై కప్పు కున్న గ్రిలికు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించింది. విషయాన్ని భర్తకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. అనంతరం అత్తాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని సిద్ధేశ్వరీ వ మృతదేహాన్ని పోస్టుమార్థం నిమిత్తం ఉస్మానియా మూర్చురీకి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సిద్దేశ్వరీ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



వారాంతపు సంత గురించి మాట్లాడుతున్న బస్తీ ప్రజలు, దుకాణదారులు, పెద్దలు

# ప్రధాన రహదారిపై వారంతపు సంత వద్దు

బుద్వేల్, నవంబరు12 (ప్రభాత ఉదయం): శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో వారంతపు సంత ను ప్రతి మంగళవారం ప్రధాన రహదారి లో పెడుతుండటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన రహదారిలో వారంతపు సంతను పెట్టవద్దని స్థానికులు అడ్డు చెప్పడంతో దుకాణ దారులకు, కాలనీ వాసులకు మధ్య వివాధం ఏర్పడింది. దీంతో పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు కలుగచేసుకుని ఇరు వర్గాలను కూర్చొబెట్టి పరిష్కారం కనుగొన్నారు. ప్రధాన రహదారిపై సంత వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తి పెద్దలు పి జీవన్ దాస్ తో పాటు పోలీసులు పాల్గొన్నారు.



రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ను పరామార్శిస్తున్న సహచర పాస్టర్లు

# రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్‌ను పరమార్శించిన సహచర పాస్టర్లు

బుద్వేల్, నవంబరు12(ప్రభాత ఉదయం): అనారోగ్యంతో బాదపడి ప్రస్తుతం కోలుకుంటున్న రాజేంద్రనగర్ మన్నా చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ను రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు, కమిటీ సభ్యులు మంగళవారం పరమార్శించారు. రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేశారు. రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ను పరమార్శించిన వారిలో పాసర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి.స్వర్ధకుమార్, రెవరెండ్ కె.నతానియేల్, రాజేంద్రనగర్ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్ , ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ మనోహరం, కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్, కమిటీ సభ్యులు రెవరెండ్ సురేష్ , రెవరెండ్ ఎన్.రాజారామ్, రెవరెండ్ డి.ఆనంద్ పాల్, రెవరెండ్ సామ్యూల్ రాజ్, రెవరెండ్ జే పాల్ దేవరాజ్, పాసర్లు రెవరెండ్ జాన్ బైరోస్, రెవరెం ప్రణీత్ బాబు లు ఉన్నారు.

